

## గోపాల్పేట్‌లో రూ.10 లక్షల సీసీ రోడ్ల నిర్మాణానికి శ్రీకారం

**పార్టీలకతీతంగా గ్రామాభివృద్ధే లక్ష్యం: సర్పంచ్ వంశీకృష్ణ గౌడ్**

నాగిరెడ్డిపేట్,జులై 7(వుదయం): మండలంలోని గోపాల్పేట్ గ్రామంలో రూ.10 లక్షల వ్యయంతో సీసీ రోడ్ల నిర్మాణ పనులకు మంగళవారం శ్రీకారం చుట్టారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ వంశీకృష్ణ గౌడ్ మాట్లాడుతూ, గోపాల్పేట్ గ్రామానికి సీసీ రోడ్ల నిర్మాణానికి నిధులు మంజూరు చేసిన స్థానిక ఎమ్మెల్యే మదన్ మోహన్‌రావుకు గ్రామ ప్రజల తరఫున కృతజ్ఞతలు తెలిపారు. పార్టీలకతీతంగా గ్రామ అభివృద్ధే తమ లక్ష్యమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ గులాం హుస్సేన్, నాయకుడు విక్రం తదితరులు పాల్గొన్నారు.

## వదలపర్తిలో 11 మంది లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇళ్ల పట్టాల పంపిణీ



నాగిరెడ్డిపేట,జూలై 7(వుదయం): నాగిరెడ్డిపేట మండలంలోని వదలపర్తి గ్రామంలో పూరి గుడిసెల్లో నివసిస్తున్న నిరుపేద కుటుంబాలకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన ఇందిరమ్మ ఇళ్ల పథకం కింద మంజూరైన ఇళ్ల పట్టాలను మంగళవారం పంపిణీ చేశారు. గ్రామానికి మొత్తం 11 ఇందిరమ్మ ఇళ్లు మంజూరు కాగా, అర్హులైన లబ్ధిదారులకు గ్రామ సర్పంచ్ సత్యబోయిన పద్మ-- నారాయణ,మండల సూపరింటెండెంట్ అధికారి ప్రవీణ్ కుమార్ పట్టాలను అందజేశారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలను అర్హులైన ప్రతి పేద కుటుంబానికి చేరవేయడమే లక్ష్యమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్, వార్డు సభ్యులు, ఇందిరమ్మ కమిటీ సభ్యులు, గ్రామ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు, గ్రామ ప్రజలు పాల్గొని లబ్ధిదారులకు శుభాకాంక్షలు తెలిపారు. లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇళ్ల పట్టాల పత్రాలు అందజమండలంలోని వదల్పర్తి గ్రామంలో పూరి గుడిసెలు నివసించే నిరుపేద కుటుంబాలకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం పథకంలో భాగంగా వదలపర్తి గ్రామంలో 11 ఇండ్లు మంజూరయ్యాయని గ్రామ సర్పంచ్ సత్య బోయిన పద్మ నారాయణ తెలిపారు. లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇండ్ల పట్టా పత్రాలను గ్రామ సర్పంచ్ సత్యబోయిన పద్మ నారాయణ అందజేశారు. ఈ సందర్భంగా లబ్ధిదారులు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వానికి,ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి స్థానిక ఎమ్మెల్యే మదన్ మోహన్ రావుకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ సత్యబోయిన పద్మ నారాయణ,సూపర్డెంట్ ప్రవీణ్ కుమార్,గ్రామ కార్యదర్శి అశోక్,మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు రామచంద్రారెడ్డి,ఉప సర్పంచ్,వార్డుమెంబర్లు, ఇందిరమ్మ కమిటీ సభ్యులు,గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు,గ్రామ ప్రజలు పాల్గొన్నారు.



## తిమ్మాపూర్‌లో డ్రైడే కార్యక్రమం

**పరిసరాల పరిశుభ్రతపై ప్రజలకు సూచనలు**

జన్నారం, జూలై 7(వుదయం విలేకరి) వర్షాకాలం నేపథ్యంలో సీజనల్ వ్యాధుల నివారణకు తిమ్మాపూర్ గ్రామంలో జన్నారం ప్రభుత్వ ఆసుపత్రి సిబ్బంది మంగళవారం డ్రైడే కార్యక్రమం నిర్వహించారు. గ్రామ ప్రజలకు వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలని, ఇళ్ల పరిసరాలు శుభ్రంగా ఉంచుకోవాలని ప్రభుత్వ వైద్య సిబ్బంది సూచించారు. నీరు నిల్వ ఉండకుండా చూడాలని, దోమలు పుట్టకుండా, దోమలు కుట్టకుండా జాగ్రత్తలు తీసుకోవాలని వారు తెలిపారు. కాచి చల్లార్చిన మంచినీరు తాగాలని సూచించారు. ఈ సందర్భంగా మలేరియా, డెంగ్యూ, టైఫాయిడ్, డయేరియా, హెపటైటిస్ వంటి వ్యాధుల లక్షణాలు, నివారణ చర్యలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో హెల్త్ అసిస్టెంట్ కొల్లూరి కమలాకర్, పంచాయతీ కార్యదర్శి కళ్యాణి, ఆశా కార్యకర్త రజిత మరియు గ్రామస్తులు పాల్గొన్నారు.

## మున్సిపల్ కార్మికులకు రైన్‌కోట్లు, హ్యాండ్ గ్లౌజ్‌ల పంపిణీ చేసిన మున్సిపల్ ఛైర్‌పర్సన్





కామారెడ్డి, జూలై 7 (వుదయం ప్రతినిధి):జిల్లా కేంద్రంలోని మున్సిపల్ కార్యాలయంలో మున్సిపల్ పారిశుద్ధ్య కార్మికులకు రైన్‌కోట్లు, హ్యాండ్ గ్లౌజ్‌ల పంపిణీ కార్యక్రమం మంగళవారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన మున్సిపల్ ఛైర్‌పర్సన్ ఇప్ప ఉమారాణి శ్రీనివాస్ కార్మికులకు రక్షణ సామగ్రిని అందజేశారు. ఈ సందర్భంగా ఛైర్పర్సన్ ఉమారాణి మాట్లాడుతూ, వర్షాకాలంలో ప్రజలకు నిరంతర పారిశుద్ధ్య సేవలు అందిస్తున్న మున్సిపల్ కార్మికుల ఆరోగ్యం, భద్రత తమకు ఎంతో ముఖ్యమని అన్నారు. వర్షంలో విధులు నిర్వహించే సమయంలో వారికి అవసరమైన రక్షణ సామగ్రిని అందించడం మున్సిపాలిటీ బాధ్యత అని పేర్కొన్నారు. మున్సిపల్ కార్మికులు ప్రజారోగ్య పరిరక్షణలో కీలక పాత్ర పోషిస్తున్నారని, వారి సేవలను ప్రతి ఒక్కరూ గౌరవించాలని ఆమె సూచించారు. భవిష్యత్తులో కూడా కార్మికుల సంక్షేమానికి అవసరమైన అన్ని చర్యలు చేపట్టేందుకు కృషి చేస్తామని ఈ సందర్భంగా ఆమె హామీ ఇచ్చారు.

ఈ కార్యక్రమంలో వైస్ ఛైర్పర్సన్ కాసర్ల గోదావరి స్వామి, కౌన్సిలర్స్ అఖిల, హఫీజ్, కమిషనర్ పర్వతాలు, మున్సిపల్ అధికారులు, ప్రజాప్రతినిధులు, సిబ్బంది, పారిశుద్ధ్య కార్మికులు పాల్గొన్నారు.



## పత్తిలో కలుపు నివారణకు 'హిట్‌వీడ్ మ్యాక్స్'

**- దిగుబడి పెంపునకు తోడ్పాటు.. ప్రత్యేక క్యాష్‌బ్యాక్ ఆఫర్**
**- దక్షిణ జోన్ సేల్స్ లీడ్ మేనేజర్ మధు సి.ఆర్**

ఆదిలాబాద్ జులై 7(వుదయం):పత్తి పంటలో ప్రారంభ దశలోనే కలుపు నియంత్రణ చేపడితే అధిక దిగుబడులు సాధించవచ్చని, ఇందుకోసం గోద్రేజ్ ఆగ్రోవెట్ రూపొందించిన 'హిట్‌వీడ్ మ్యాక్స్' సమర్థవంతమైన పరిష్కారమని సంస్థ క్రాప్ కేర్ బిజినెస్ దక్షిణ జోన్ సేల్స్ లీడ్ మేనేజర్ మధు సి.ఆర్ తెలిపారు. తెలంగాణలో వర్షాల అనిశ్చితి కారణంగా గడ్డి జాతి, వెడల్పాటి ఆకు కలుపు మొక్కల సమస్య అధికంగా కనిపిస్తోందని ఆయన పేర్కొన్నారు. పత్తి పంట కోసం ప్రత్యేకంగా రూపొందించిన పోస్ట్-ఎమర్జెన్స్ సెలెక్టివ్ హెర్బిసైడ్ అయిన హిట్‌వీడ్ మ్యాక్స్‌ను కలుపు మొక్కలు 2 నుంచి 3 ఆకుల దశలో ఉన్నప్పుడు పిచికారీ చేస్తే 25 నుంచి 30 రోజుల పాటు సమర్థవంతంగా కలుపు నియంత్రణ సాధ్యమవుతుందని వివరించారు. సిఫార్సు చేసిన మోతాదులో ఉత్పత్తిని వినియోగించడం ద్వారా పంట ప్రారంభ దశలో కలుపు పోటీ తగ్గి మొక్కల ఎదుగుదల మెరుగుపడటంతో పాటు దిగుబడి సామర్థ్యం పెరుగుతుందని తెలిపారు. రైతులకు మరింత ప్రయోజనం చేకూర్చే ఉద్దేశంతో హిట్‌వీడ్ మ్యాక్స్ కొనుగోలుపై ప్రత్యేక క్యాష్‌బ్యాక్ ఆఫర్‌ను కూడా అందుబాటులోకి తీసుకొచ్చినట్లు వెల్లడించారు. ఈ సమావేశంలో గోద్రేజ్ ఆగ్రోవెట్ లిమిటెడ్ సీసీబీ జోనల్ మేనేజర్ నరసింహారెడ్డి, నిజామాబాద్ రీజియన్ సీసీబీ రీజినల్ మేనేజర్ శరద్ చంద్ర పాల్గొన్నారు.

## పెండింగ్ ఫైల్స్‌ను త్వరగా పరిష్కరించాలి :అదనపు కలెక్టర్ రాములు



జన్నారం, జూలై 7(వుదయం విలేఖరి) అదనపు కలెక్టర్ (రెవెన్యూ) వి.రాములు జన్నారం మండల తహసీల్దార్ కార్యాలయాన్ని మంగళవారం ఉదయం సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన కార్యాలయ సిబ్బందితో సమావేశమై రెవెన్యూ రికార్డులు, దరఖాస్తులు, పెండింగ్ కేసుల వివరాలను అడిగి తెలుసుకున్నారు. ప్రజల నుంచి వచ్చిన దరఖాస్తులను, పెండింగ్‌లో ఉన్న కేసులను వీలైనంత త్వరగా పరిష్కరించాలని సిబ్బందిని ఆదేశించారు. ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా సేవలు అందించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ బక్కయ్య, డిటి మాష్కూర్ అలీ ,ఆర్ఐ వెంకటేశం, రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

## రైతులకు ఉచితంగా కూరగాయల విత్తనాలు పంపిణీ



జన్నారం, జూలై 7(వుదయం విలేఖరి) తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కూరగాయల సాగు ప్రోత్సాహక పథకంలో భాగంగా రైతులకు ఉచితంగా కూరగాయల విత్తనాల ప్యాకెట్లను పంపిణీ చేసింది. ఈ కార్యక్రమంలో భాగంగా మంగళవారం జన్నారం మండలం పోనకల్ రైతు వేదిక వద్ద విత్తన కిట్లను మార్కెట్ కమిటీ చైర్మన్ లక్ష్మీనారాయణ రైతులకు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ప్రభుత్వం రైతుల సంక్షేమం కోసం అనేక పథకాలను అమలు చేస్తుందని,ఉచిత విత్తనాల ద్వారా కూరగాయల సాగును ప్రోత్సహిస్తుందని తెలిపారు. రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ డైరెక్టర్లు, హార్టికల్చర్ ఆఫీసర్ సహజ,ఏఈఓ లు సయ్యద్ అక్రముల్ల,కోడిమ్యాల దివ్య, బదావత్ అఖిల్ నాయక్, హెచ్ఈఓ రాణి,కృషి సఖి లు రజిత,అంజలి మరియు వివిధ గ్రామాల రైతులు పాల్గొన్నారు.

## ప్రత్యేక ఓటరు జాబితా సవరణను పరిశీలించిన జిల్లా కలెక్టర్

**జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలో ఫారమ్ సేకరణ, డిజిటలైజేషన్ ప్రక్రియ**





కామారెడ్డి, జూలై 7 (వుదయం ప్రతినిధి):కామారెడ్డి పట్టణంలో జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్ మంగళవారం ప్రత్యేక ఓటరు జాబితా సవరణ (Special Intensive Revision -- SIR) కార్యక్రమాన్ని ప్రత్యక్షంగా పరిశీలించారు. ఫారమ్ సేకరణ ప్రక్రియలి అర్హులైన ప్రతి ఓటరుని గుర్తించి, వారి వివరాలను సక్రమంగా నమోదు చేయాలని కలెక్టర్ అధికారులకు ఆదేశించారు. ఫారమ్ సేకరణ సమయంలో పారదర్శకత పాటించి, ఎవరూ మినహాయింపుకాకుండా ప్రతి అర్హుడి పేరు జాబితాలో చేరేలా చూడాలని సూచించారు. లి బూత్ లెవల్ ఆఫీసర్లు (దీూాం) ప్రజల ఇళ్లకు వెళ్లి, అవసరమైన ఫారమ్‌లు సేకరించి, వాటిని సమయానికి సంబంధిత కార్యాలయాలకు అందజేయాలని ఆదేశించారు. డిజిటలైజేషన్ ప్రక్రియ లి సేకరించిన ఫారమ్‌లను డిజిటలైజేషన్ చేసి, ఆధునిక సాంకేతికతను వినియోగించి డేటా ఖచ్చితత్వాన్ని నిర్ధారించాలని కలెక్టర్ సూచించారు. లి డేటా ఎంట్రీలో పొరపాట్లు జరగకుండా, ప్రతి ఫారమ్‌ను రెండుసార్లు ధృవీకరించాలని ఆదేశించారు. డిజిటలైజేషన్ పూర్తయిన తర్వాత, ఓటరు జాబితా తుది రూపంలో ప్రజలకు అందుబాటులో ఉంచాలని సూచించారు. జిల్లా కలెక్టర్ సూచనలులి ప్రజాస్వామ్య ప్రక్రియలో ప్రతి అర్హుడి పేరు తప్పనిసరిగా నమోదు కావాలని కలెక్టర్ స్పష్టం చేశారు. బిఎల్వోఓలు, సూపర్వైజర్లు, తహశీల్దార్‌లు సమన్వయంతో పని చేసి, సమయపాలన పాటించాలని ఆదేశించారు. ప్రజల్లో అవగాహన కల్పించేందుకు పాఠశాలలు, కళాశాలలు, స్వయం సహాయక సంఘాలు (ాఎ+ం) ద్వారా ప్రచారం చేయాలని సూచించారు.

డ్రై డే కార్యక్రమంలో భాగంగా ప్రజలు తమ ఇళ్లలో, పరిసరాల్లో నీటి నిల్వలు లేకుండా చూసుకోవాలని కలెక్టర్ సూచించారు. దోమల వ్యాప్తిని అరికట్టి డెంగ్యూ, మలేరియా వంటి కాలానుగుణ వ్యాధులను నివారించేందుకు ప్రతి ఒక్కరూ సహకరించాలని పిలుపునిచ్చారు.

ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల తనిఖీ:-వార్డు నెం.35లోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలను సందర్శించి మధ్యాహ్న భోజన పథకం అమలును కలెక్టర్ పరిశీలించారు. విద్యార్థులకు అందిస్తున్న భోజనం నాణ్యత, పరిశుభ్రత తదితర అంశాలను పరిశీలించి సంబంధిత అధికారులకు అవసరమైన సూచనలు చేశారు.

వనమహోత్సవ కార్యక్రమం:-

పాఠశాల ప్రాంగణంలో వనమహోత్సవ కార్యక్రమంలో భాగంగా కలెక్టర్ మొక్కలు నాటారు. పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి వాటిని సంరక్షించాలని విద్యార్థులు, ప్రజలకు పిలుపునిచ్చారు.

ఈ కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్ ఎన్ వి గిరి, మున్సిపల్ చైర్‌పర్సన్ ఇప్ప ఉమారాణి శ్రీనివాస్, మున్సిపల్ కమిషనర్ టి. పర్వతాలు, 35వ వార్డు కౌన్సిలర్ బోజన్నగారి వినోద, తహశీల్దార్ హిమబిందు, విద్యాశాఖ అధికారులు పాల్గొన్నారు. ఈ విధంగా జిల్లా కలెక్టర్ పర్యటనలో ప్రజా ఆరోగ్యం, విద్యా సదుపాయాలు, పర్యావరణ పరిరక్షణ, ప్రజాస్వామ్య ప్రక్రియలపై దృష్టి సారించడం ద్వారా సమగ్ర అభివృద్ధి లక్ష్యాలను ముందుకు తీసుకెళ్లే ప్రయత్నం జరిగింది.

## తాండూర్‌లో రికవరీ అవగాహన సమావేశం

**రుణ బకాయిలు చెల్లించకుంటే రెవెన్యూ రికవరీ చట్టం ప్రకారం చర్యలు: ఎంఆర్ఓ భిక్షపతి**



నాగిరెడ్డిపేట, జూలై 7 (వుదయం): నాగిరెడ్డిపేట మండలంలోని తాండూర్ గ్రామపంచాయతీ పరిధిలో అత్యధిక ఓవర్‌డ్యూ రుణాలు ఉన్న నేపథ్యంలో మంగళవారం గ్రామపంచాయతీ కార్యాలయంలో రికవరీ అవగాహన సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి మండల రెవెన్యూ అధికారి (ఎంఆర్ఓ) భిక్షపతి, స్త్రీనిధి రీజినల్ మేనేజర్ కిరణ్ హాజరయ్యారు. ఈ సందర్భంగా స్త్రీనిధి రీజినల్ మేనేజర్ కిరణ్ మాట్లాడుతూ గ్రామంలోని ఓవర్‌డ్యూ సభ్యుల వివరాలను వివరించారు. అలాగే స్త్రీనిధి ద్వారా సభ్యులకు అందుతున్న వివిధ రుణాలు, సేవలు, సంక్షేమ ప్రయోజనాలపై సభ్యులకు అవగాహన కల్పించారు. అనంతరం ఎంఆర్ఓ భిక్షపతి మాట్లాడుతూ స్త్రీనిధి, బ్యాంక్ లింకేజ్ (బీఎల్) మరియు ఇతర స్వయం సహాయక సంఘాల రుణాలను చెల్లించని సభ్యులపై అవసరమైతే రెవెన్యూ రికవరీ చట్టం ప్రకారం చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. రుణ బకాయిలు ఉన్న సభ్యులు వెంటనే బకాయిలను చెల్లించి చట్టపరమైన చర్యలకు గురికాకుండా సహకరించాలని సూచించారు. తదనంతరం అధికారులు అత్యధిక రుణ బకాయిలు ఉన్న మాసంపల్లి గ్రామంలో ఇంటింటికి వెళ్లి రుణగ్రహీతలను కలిసి బకాయిలు చెల్లించాలని సూచించారు. అలాగే స్త్రీనిధి యాప్ ద్వారా రుణ చెల్లింపులు చేసే విధానాన్ని ప్రజలకు వివరించి, మొండి బకాయిలను సకాలంలో చెల్లించి సంస్థకు సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ యాదగౌడ్, ఉపసర్పంచ్ అభిషేక్, ఏపీఎం కొమ్మదత్తు, సీసీ నజీర్, స్త్రీనిధి అసిస్టెంట్ మేనేజర్ అమల, గ్రామ సంఘం అధ్యక్షురాలు లింగమ్మ, వీఓఏ ప్రవీణ్, గ్రామ సంఘ సభ్యులు, స్వయం సహాయక సంఘాల సభ్యులు, గ్రామపంచాయతీ సభ్యులు, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

## ప్రభుత్వ ఆసుపత్రుల్లో ప్రసవాల సంఖ్య పెంచాలి : డాక్టర్ నర్సింగ్ చాహాన్

**సీజనల్ వ్యాధులపై ప్రజలకు అవగాహన, ఫీవర్ సర్వే నిర్వహించాలని ఆదేశం**



నాగిరెడ్డిపేట,వుదయం మండలంలోని నిర్వహించిన ఆశా డే కార్యక్రమానికి డిప్యూటీ డీఎంహెచ్‌వో డాక్టర్ నర్సింగ్ చాహాన్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన ఆశా కార్యకర్తలు, వైద్య సిబ్బందికి పలు కీలక సూచనలు చేశారు. ప్రభుత్వ ఆసుపత్రుల్లో డెలివరీల సంఖ్యను పెంచడంతో పాటు నార్మల్ డెలివరీలను ప్రోత్సహించాలని సూచించారు. సీజనల్ వ్యాధుల పట్ల ప్రజలకు విస్తృతంగా అవగాహన కల్పించాలని, గ్రామాల్లో ఫీవర్ సర్వే నిర్వహించి జ్వరాలతో బాధపడుతున్న వారికి అవసరమైన జాగ్రత్తలు సూచిస్తూ మందులు అందేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ సృజన్ కుమార్, సీహెచ్‌వో ఠాకూర్, సూపర్వైజర్లు సునంద, సుభాషిణి, అనిల్ డేవిడ్, ఏఎన్‌ఎంలు, ఆశా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## సర్ సర్వేలో ఎవరి ఓటు హక్కు కోల్పోకూడదు



జన్నారం,జూలై 7(వుదయం విలేఖరి) సర్ (స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్) ప్రక్రియలో అవగాహన లేక ఒక్క అర్హులైన ఓటరు కూడా ఓటు హక్కు కోల్పోకూడదని బీఆర్ఎస్ పార్టీ యువజన నాయకుడు బందెల ప్రేమ్ సాగర్ కోరారు. ఆయన మంగళవారం మీడియాతో మాట్లాడుతూ, భారత ఎన్నికల సంఘం చేపట్టిన సర్ ప్రక్రియ కొనసాగుతోందని తెలిపారు. బిఎల్వో లు ఇంటింటికీ వెళ్లి ఎన్యూమరేషన్ ఫారాలను పంపిణీ చేస్తున్నారని, ప్రతి అర్హులైన ఓటరు నిర్ణీత గడువులోపు ఫారాలను పూర్తి చేసి బీఎల్ఓ లకు అందజేయాలని సూచించారు. గ్రామీణ ప్రాంతాల్లో వృద్ధులు, నిరక్షరాస్యులు, దివ్యాంగులు, ఒంటరిగా నివసించే వారు ఫారాలు నింపడంలో ఇబ్బందులు పడుతున్నారని పేర్కొన్నారు. అవగాహన లోపంతో ఎవరి ఓటు హక్కు దెబ్బతినకూడదని అన్నారు.

ఖానాపూర్ నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ ఇన్‌చార్జ్ భూక్యా జాన్సన్ నాయక్ మార్గదర్శకత్వంలో నియోజకవర్గంలోని ప్రతి మండలం, ప్రతి గ్రామం, ప్రతి వార్డులో బీఆర్ఎస్ కుటుంబం ప్రజలకు అండగా నిలవాలని పిలుపునిచ్చారు. పార్టీ నాయకులు, కార్యకర్తలు, యువత, విద్యార్థులు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి సర్ ప్రక్రియపై ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. ఫారాలపై సందేహాలు ఉంటే బీఎల్ఓ లను నేరుగా సంప్రదించి అధికారిక సమాచారంతోనే నింపాలని, అపోహలు నమ్మవద్దని సూచించారు. ఇది రాజకీయ కార్యక్రమం కాదని, ప్రజాస్వామ్యంలో ప్రతి ఓటు విలువైనదనే ఉద్దేశంతో చేపట్టిన సేవా కార్యక్రమని స్పష్టం చేశారు.

